బల్ల మీద పరచుకొన్న రెఫరెన్స్ పుస్తకాలన్నిటినీ మూసి ఒక మూల దొంతు పెట్టి వినుగ్గా నిట్టూర్చింది హేమ. "అమ్మా! శనివారం అలా పిన్ని, బాబాయి వాళ్ళ ఊరుపోయి వారం రోజులైనా ఉండి వస్తా" అంది గోముగా. ఆ సాయంత్రమే ఓ కార్డు రాసి పోస్టు చేస్తూ అలా కిడ్డీస్ కార్నర్‌లోకి అడుగు పెట్టింది.

చాలాసేపు కన్నార్పకుండా చూస్తూ ఒక చిన్న బొమ్మ ను ఎంపిక చేసింది. ఉంగరాలు తిరిగిన జుత్తూ, ఎర్రటి నన్నని పెదవులూ, నవ్వుతున్నట్లు మెరిసివడే కళ్ళూ, కాలికి జోళ్ళూ ముద్దుగా ఉన్న ఆ బొమ్మని పేక్ చేయించి బిల్లు చెల్లించి బయటపడింది. 'ఇది నా బాయ్ ఫ్రెండ్‌కి గిఫ్ట్' అని చిన్నగా నవ్వుకుంది.

శనివారం మధ్యాహ్నం చెట్లూ చేమలూ జోరుగా వెనక్కి పోతువుంటే డీలక్స్ బస్సులో కిటికీ దగ్గర కూర్చున్న హేమ మనను ఉత్సాహంతో ముందుకి ఉరుకుతోంది. కిందటేడు నెల రోజులు ఎంత హాయిగా

# కాందిశీకులు


గిడుగు రాజేశ్వర రావు



గడిచిపోయాయి. పిన్నికీ బాబాయికీ పిల్లలంటే ప్రాణం. తన పిల్లలు కాలేజీల్లో చదువుతున్నా ఇరుగు పొరుగు పిల్లల్ని చేరదీసి ఎప్పుడూ ఎంత ఉల్లాసంగా ఉంటుంది - పిన్ని. జువ్వి చెట్టు కింద సాయంత్రం చీకటి పడేదాకా ఎన్నెన్ని ఆటలు, పాటలు. హేమకు ఆ క్షణం తనూ చిన్నపిల్లగా మారిపోయినట్లనిపించేది. చెట్టు కింద తల్లిగా తను కూర్చుని పిల్లల కళ్ళు మూస్తూ దాగుడుమూతలు ఆడించేది. పక్కింటి వనజ వసపోసినట్టు ఒక్క నిముషం ఊరుకొనేది కాదు. దాని తమ్ముడు బబ్బులుగాడు మెల్లమెల్లగా అడుగులు వేస్తూ పెద్దపిల్లలతో సరిగ్గా ఆడతానని పేచీపెట్టి అందరికీ అడ్డం వచ్చేవాడు. "వాణ్ణి పులుసులో ముక్కగా చేసి మీరంతా ఆడుకోండర్రా..." అని హేమ సిఫారసు చేసేది. కొంతసేపటికి వాడే అలసిపోయి, బొటనవేలు నోట్లో పెట్టుకుని వచ్చి తన ఒడిలో నిద్రపోయేవాడు. ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటున్న పిల్లలు రైమ్స్ చెప్తూవుంటే వనజ ఒక రోజు తనకు అలాటివి రావని చిన్నబుచ్చుకుంది. అప్పుడు తను ఓదార్చి ఎన్నో ఆటలూ, పాటలూ నేర్పింది. 'కొండ మీద వెండి గిన్నె కొక్కిరాజు కాలు విరిగె, గుడుగుడుగుంచం గుండారాగం, గుజగుజరేకుల పిల్లుందా అంటూ పాడిస్తే వనజకి ఎంత విజయగర్వమో. కోడిపెట్టలకి ఎర్రటి కిరీటాలు ఎందుకు ఉండవూ? ఆకాశంలో హరివిల్లు ఎందుకు పొడుస్తుంది? అని యక్ష ప్రశ్నలు వేసేది. 'మల్లీ మొగ్గా మెల్లిగా వచ్చి గిల్లి పారిపో' అని కళ్ళు మూస్తే వీధి చివరి సుధాకరంగాడు ఎంత అందంగా గలగల నవ్వేవాడు. నవ్వితే బుగ్గమీద చిన్న చుక్కలా గుంతపడేది... వెంకటి ఎన్ని పొడుపు కథలు...

'రైను మిల్లుల జంక్షన్' అంటూ బస్సు ఆపితే కొందరు డిపో దాకా వెళ్ళకుండా అక్కడే దిగిపోతున్నారు - మూటా ముల్లే సర్దుకుని. బాబాయి వాళ్ళ కాలనీ అక్కడికి చాలా దగ్గరని హేమకి గుర్తొచ్చింది. సంచీ పట్టుకుని తను కూడా హడావుడిగా దిగిపోయింది. కానీ చిత్రంగా ఉంది. బాబాయి ఇల్లు గుర్తుపట్టలేకుండా తిరుగుతోంది. తనకి తెలిసిన కొండ గుర్తులూ, ఖాళీ స్థలం, జువ్వి చెట్టూ ఎటు పోయాయో. పోనీ ఆడుకుంటూ పిల్లలు కనిపిస్తారేమో అడుగుదామంటే ఎవరూ దరిదాపుల్లో లేరు. 'పిల్లలకి కర్ఫ్యూ పెట్టారా యేం' అని చిన్నగా నవ్వుకుంది. ఒక కొత్త మేడ మీద గది కిటికీ దగ్గర ఇద్దరో ముగ్గురో పిల్లలు నిలబడి తొంగి తొంగి చూస్తున్నారు. పిలిస్తే పలికే ధోరణిలో లేరు.

"అదేమిటి హేమా! ఉత్తరం రాయకుండా ఊడిపడ్డావ్. అంతా బాగున్నారా?" అన్న పిన్ని గొంతు ఆ మేడింటికి ఎదురుగా ఉన్న గేటులోంచి వినపడి బ్రతుకుజీవుడా అని లోపలికి వెళ్ళింది. "అదేమిటి నా కార్డు అందలేదూ?" అంటూ లోనికిపోతున్న హేమను చూసి "తెగ తిరిగి దారి తప్పినట్లున్నావు నీ వాలకం చూస్తే. కాస్త నీళ్ళు పోసుకురా. హాయిగా ఉంటుంది" అని చేతిలోని సంచీ అందుకుంది ప్రేమగా వసుధ. "అవును పిన్నీ సాయంత్రం వేళ పిల్లలాడుకుంటూ ఉంటారు కదా అడిగి ఇల్లు చేరుకోవచ్చనుకున్నాను. కాలనీ చాలా మారిపోయింది" అంది ఇల్లు కనుక్కోలేకపోయినందుకు సిగ్గుపడుతున్న హేమ. "మునుపంటే అక్కడక్కడ ఖాళీగా జాగాలు ఉండేవి. ఈమధ్య అంతా ఇళ్ళు కట్టేసుకున్నారు. ఆ చెట్టూ స్థలమూ పిల్లల కోసం





"తెల్లని గులకరాళ్లు ఎక్కడుంటాయ్, కిరణ్!" అడిగింది టీచర్.
"రేషన్ బియ్యంలో, టీచర్!" వెంటనే బదులిచ్చాడు కిరణ్.
ఉప్పుగంటి సదాశివరావు [ములికిపురం]

ప్రత్యేకించిందే. పోనీ వాళ్లలా ఉంచేసివ్వారా అంటే లేదు. లే అవుట్‌లో అసలు పిల్లల కోసం స్థలం లేనేలేదన్నారు. ఉంది. నేను చూసిన జ్ఞాపకం అని మీ బాబాయి గట్టిగా అడిగితే అసలు లే అవుట్ పంచాయతీ ఆఫీసులోనే ఫైలు కాలేదన్నారు. ఇంతలో సర్పంచులు మారిపోయారు. ప్లాట్లు చేసి అమ్ముకున్న పెద్దమనిషి, పంచాయతీలో కొందరు పెద్దలూ ఒకటై పిల్లలకి ఎగనామం పెట్టేశారు. ఈ తగువులో మధ్యవర్తిగా వచ్చిన వాడు ఆ జాగా చౌకగా కొని ఇల్లు కట్టేసుకున్నాడు. ఇంక చెట్టెక్కడ, స్థలమెక్కడ, పిల్లలెక్కడ... అంటూ గత ఏడాదిగా వచ్చి పడ్డ మార్పుల్ని వసుధ ఏకరువు పెట్టింది బాధగా.

"పక్కింటి వనజా, బబ్బులూ బాగున్నారా? ఎప్పుడూ మనింట్లోనే ఆడుకునే వారు కదా..."

"ఈ మధ్య అంతగా రావడంలేదు. వాళ్ళకి టీవీ వచ్చింది. శని, ఆదివారాలు సాయంత్రం సినిమాలు సరిగ్గా చూడనియ్యకుండా పిల్లలు ఇంట్లోంచి వీధిలోకీ, వీధిలోంచి ఇంట్లోకీ తలుపులు వేస్తూ తీస్తూ తిరిగితే వాళ్ళమ్మ రెండు తగిలించి ఇంట్లో కూర్చోపెడుతుంది. సుమారుగా అందరిళ్ళలోనూ టీవీలు వచ్చేయి. ఆరుబయట ఆడుకుందామన్నా చిన్న పిల్లలకి స్థలమెక్కడ? పెద్దపిల్లలైతే కాస్త దూరమైనా పోయి ఏ గ్రౌండ్స్‌లోనో



## గ్రామఫోన్ రహస్యం

థామస్ ఆల్వా ఎడిసన్ నిరంతరం ఏదో ఒక పరిశోధనలో మునిగి తేలుతుండేవాడు.

ఒకసారి తన నాలుగేళ్ల కుమారుని ముద్దు మాటలు విని పెద్దయ్యాక వీడికి ఈ మాటలు వినిపించటం ఎలా అనే ఆలోచనల్లో పడ్డాడు. దాని ఫలితమే గ్రామఫోన్ రికార్డు తయారైంది.

ఆడుకువస్తారు..." స్నానం చేసి వచ్చాక కాస్త స్థిమితపడిన హేమ మౌనంగా వసుధ పిన్ని మాటలు వింటూ ఆలోచిస్తోంది. డాబా మీద మంచం వేసుకుని కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారు ఇద్దరూ. ఇంకా హేమ బాబాయి ఆఫీసు నుంచి రాలేదు. ఒక చెవిని పిన్ని మాటలు వింటూ ఎదురుగా వచ్చిన కొత్త మేడను చూస్తున్న హేమ నిర్ఘాంతపోయింది. "అదేమిటి పిన్నీ నాలుగు వేపులా ఒక అంగులం జాగా అయినా విడవకుండా ఇల్లు కట్టేశాడు - ఎవరో ప్రబుద్ధుడు. కొట్టి ఏడ్చే తెలివితేటలున్నవాడెవడో. అంతటితో ఊరుకోక పక్క ఇంటివేపు కిటికీలూ వెంటిలేటర్లు కూడానా? అసలు అలా కట్టడానికి అనుమతెలా ఇచ్చారో..." ఆశ్చర్యపోతూ అడిగింది.

"పక్కింటి వాళ్ళు నెల రోజులు యాత్రలకి వెళ్ళి వచ్చేలోగా ఆగమేఘాలుగా గదులు వేసి కట్టేశాడు. పక్కవాళ్ళు వచ్చి లబోదిబోమంటే కట్టింది కూల్చడమెలా .... అసలు వాస్తుశాస్త్రం .... అంటూ నీళ్లునమిలాడు. పంచాయతీ వాళ్ళూ కూల్చడమెందుకని రాజీకి దిగారు. కోర్టుకెళితే తెమిలే వ్యవహారాలు కావు ఖర్చు... ! (?

చీకటి పడుతూ ఉండగా ఆఫీసు నుంచి వచ్చిన బాబాయి బోలెడు జోకులు పేల్చి వాతావరణాన్ని తేలిక పరిచాడు.

బరువైన ఆలోచనలూ ప్రసంగాలూ పోయి నవ్వులూ ఛలోక్తులు చోటు చేసుకున్నాయి. "ఏమే పిల్లల కోడీ .... నీ పటాలాన్ని ఒక మారు పలకరించావా? నీ కోసం పిల్లలు కలవరిస్తున్నారు. మా వీధిలో నీ థీసిస్ ఎంతవరకూ వచ్చింది. డాక్టర్ హేమ అని ఎప్పుడు పిలుద్దామా అని ఎదురుచూస్తున్నాను. అంటూ గలగల ప్రశ్నల వర్షం కురిపించాడు.

మర్నాడు ఉదయాన్నే కుయ్యో కుయ్యో మంటున్న అరుపులు విని వీధి గేటు దగ్గిర కెళ్ళింది. హేమ ఎదురింటి గుమ్మం దగ్గిర తొమ్మిదేళ్ళ కుర్రాడు చిన్న కుక్క పిల్లతోకకి తాడుకట్టి గొర గొర ఈడుస్తున్నాడు. చిరాగ్గా అసహనంతో అటుగా చూస్తున్న హేమ మొహంలోకి చూసి, వాడు కుక్కపిల్లను వదిలి ఇంట్లోకి తుర్రుమన్నాడు. పక్కనే ఉన్న ఇంటి గుమ్మంలో నిలుచిని ఇంకా కుయ్ కుయ్ అని మూలుగుతున్న కుక్క పిల్లని జాలిగా చూస్తున్న వనజా దాని వెనకనే బొటినవేలు నోట్లో పెట్టుకున్న బబ్బులూ కనబడ్డారు. హేమని చూస్తూనే 'అక్కా' అంటూ ఉరుకుతూ వచ్చిన వనజని అనుసరిస్తూ బబ్బులు కూడా పరిగెట్టాడు. "అబ్బో పెద్దవాడివై పోయావ్ బబ్బులూ! నడకలేదు. పరుగే...." అని వాణ్ణి ఎత్తుకుని వనజ భుజం మీద చెయ్యి వేస్తూ ఇంటిలోనికి తీసుకెళ్ళింది. రబ్బరు బొమ్మను అందిస్తున్న హేమ కేసి చూస్తూ" నాకే?" అని కళ్ళు పెద్దవి చేశాడు. "అవును నీకే..." అని గట్టిగా నమ్మించి ఇద్దరినీ తీసుకుని పక్క ఇంటి పిన్నిగారిని పలకరించివచ్చింది.

వనజా, బబ్బులూ సాయంత్రదాకా హేమని నీడలా అంటి పెట్టుకుని ఆడుకున్నారు. మునుపు వసపోసినట్టువాగే వనజ కాసింత మిత భాషిగా మారింది. అయినా వేసిన ప్రశ్నలకి ఎంతో సమాచారాన్ని అందించింది. డాబా మీద నిలుచుని ఆ కాలనీ వీధుల్ని వింతగా చూస్తోంది హేమ. ఇళ్ళు పెరిగి విస్తరిస్తూ వుంటే వీధులు సన్నగా తరగి పోతున్నాయి. వీధి చివర


ఇద్దరు చిన్న పిల్లలు రబ్బరు బంతితో ఆడుకుంటున్నారు. బంతి దగ్గరగా ఉన్న ఇంటి కాంపౌండ్ లోకిపోయింది. "వీధిలో బంతాడవద్దని ఎన్నిసార్లు చెప్పాలి. బంతి ఇచ్చేది లేదు పొండి" అని కసిరి తలుపు వేసేశాడొక మధ్య వయస్కుడు. ఈ చల్లటి వేళ గాలీ వెలుగులో ఎక్కడ ఆడుకోవాలో చెప్పి జాగా చూపే బాధ్యత ఎవరిది అని బాధగా తనలో ప్రశ్న వేసుకుంటోంది హేమ. అదే సమయంలో ఎదురింటి మేడ గదిలో ఏదో ఆకర్షణ ఉన్నట్లుంది. ఉదయం కుక్కపిల్లని ఈడ్చిన కుర్రవాడు కిటికీ పట్టుకుని తొంగి తొంగి చూస్తున్నాడు. వాడి వెనక ఇంకో ఇద్దరు వాడి కంటే చిన్నవాళ్ళు సరిగ్గా పట్టు దొరక్క గదిలోకి చూడలేక నిరుత్సాహంగా ఉన్నారు. పరీక్షగా హేమ అటు చూడ్డం గమనించిన వనజ "అక్కా! ఆ అనిల్ ఎంత పెంకివాడు తెలుసా? నా పుట్టిన రోజుకు తాతయ్య ఎంతో మంచి బొమ్మ కొనితెచ్చాడు. నువ్వు పొద్దున్న బబ్బులు కిచ్చిన బొమ్మలాటిదే. సిల్కుగౌను జోళ్ళు .... ఎంత బాగుందో ... నేను ఆడుకుంటూవుంటే ఆ బొమ్మని తీసుకుపోయాడు. గౌను, లాగూ చింపి, వీపు మీద బ్లేడ్‌తో కోసి తిలకం పూసి గుమ్మంలో పారేసి పోయాడు. మా అమ్మ వాణ్ణి బాగా తిట్టింది లే..." అని కసిగా చెప్పుకుపోతోంది.

రాత్రి భోజనాల వేళ "ఎదురింటి మేడ గదిలో ఏం జరుగుతుంది పిన్నీ ... పిల్లలు కిటికీని విడవకుండా చూస్తూ ఉంటారు" అని అడిగింది హేమ. "మన శీను తోటివాడే వాళ్ల పెద్దవాడు. ఒక సంవత్సరం ఇంటర్ తప్పింది. ఇంక ఈ చదువులు దండగ. నేను చదివించనని మానిపించేశాడు. వాడి నాన్న పెద్ద చదువులు వెలగబెట్టి ఎవడికిందో వంగి గులాములా మావాడు బతకక్కరలేదన్నాడు. హాయిగా బిజినెస్ చేసి స్వతంత్రంగా గడిస్తాడు అని చెప్పి వీ.సీ. ఆర్., వీ.సీ.పీ కొన్నాడు. వీడియో కాసెట్సు లైబ్రరీ పెట్టించాడు. వాటిని అద్దెకిస్తూ ఉంటాడు ఆ కుర్రాడు. పెద్ద పిల్లలు చేరి ఎప్పుడూ ఏవో కాసెట్స్ పెట్టుకుంటూ ఉంటారు. ఈ మధ్య ఎవరో పోలీస్ ఆఫీసర్ వచ్చి ఎందుకో బెదిరించి వెళ్ళిపోయాడు. కూడా. ఈ చిన్న వెధవల్ని లోపలికి రానివ్వకపోతే కిటికీల్లోంచి ఎగబడి చూస్తూ ఉంటారు" అని చెప్పుకుపోతూవుంటే విన్న హేమ దీర్ఘంగా నిట్టూర్చింది. "కేరమ్స్ ఆడి చాలా రోజులైంది. వేగం భోజనాలు కానివ్వండి" అని బాబాయి తన ధోరణిలో ఉత్సాహపరచడానికి చేసిన ప్రయత్నం అంతగా ఫలించలేదు.

రాత్రి సరిగా నిద్రపట్టని హేమకు తెల్లవారి జామునే కాస్త మగతలో పలకరించింది. వెల్లవలా విస్తరిస్తున్న ఎడారిలోంచి పిల్లలు తలో దారిగా పరిగెడుతున్నారు. వాళ్ళ కాళ్ళ కింద హేమ తెచ్చిన బొమ్మ నలిగి రక్తసిక్తమై పోతోంది. పిన్నీ... పిన్నీ... అంటూ కలవరిస్తున్న హేమను తట్టిలేపింది. మరి నిద్రపోలేదు. టీ తాగుతూ "బాబాయ్ నే నివాళ వెళ్ళిపోతాను. ఇంకా నా థీసిస్‌లో ఒక చాప్టర్ ఉండిపోయింది...." అని ప్రయాణానికి తొందర కనపరచింది. 'రెండు రోజులైనా కాలేదు వచ్చి దానివే. లేడికి లేచిందే ప్రయాణమా? అనిబాబాయి వారించే ప్రయత్నం చేసేడు కానీ ప్రయోజనం లేకపోయింది.

ఆ మధ్యాహ్నం హేమ వెళ్ళగానే పోస్ట్‌మన్ ఇచ్చిపోయిన కార్డులో "పుస్తకాలతో విసుగెత్తిపోయింది. వారం రోజులైనా మీతో గడపందే నా అలసట తీరదు...." అని హేమ రాసిన వాక్యాలు చదివి అర్థం కానట్లు గేటు దగ్గరే నిలిచిపోయింది వసుధ.

### అది జైలు



జైలర్: నా పర్స్ కొట్టేస్తావా.. జైలు కొచ్చినా దొంగబుద్ధి పోలేదా?

ఖైదీ: "నిన్న మీరు 'ఎవరు కొచ్చిన పనులు' వారు చెయ్యాలన్నారని..

ఉప్పుగంటి సదాశివరావు [మలికిపురం]

## వారు వికలాంగులైనా విఖ్యాత వ్యక్తులే

చరిత్రలో వికలాంగులైన అనేక మంది ప్రముఖులు, ప్రతిభావంతులు అయిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.

ఫ్రాంక్లిన్.డి. రూజ్‌వెల్ట్ అమెరికా అధ్యక్ష పదవి నిర్వహించారు. ఒకసారి కాదు, నాలుగు సార్లు ఆయనకు అమెరికన్‌లు పట్టం కట్టారు. అంతకు మునుపు న్యూయార్క్ స్టేట్‌కు ఆయన గవర్నర్‌గా పనిచేశాడు. ఆయనకు 39వ ఏట పక్షవాతం వచ్చి కాళ్ళు పనిచేయడం మానేశాయి.

ప్రముఖ జర్నలిస్ట్ జోసెఫ్ పులిట్జర్ ప్రసిద్ధ ప్రచురణ కర్త కూడా. ఆయన త... 40వ ఏట కళ్ళు పోగొట్టుకొని అంధుడైనాడు. అయినప్పటికీ తన కార్యకలాపాలు యథావిధిగా సాగించేవాడు. 64వ యేట శాశ్వతంగా కన్నుమూశాడు. ఆయన పేరు మీదుగా ఏటా ఉత్తమ పత్రికా రచయితకు పులిట్జర్ బహుమతి ఇస్తున్నారు.

జూలియస్ ఆర్మిన్ అంగరక్షకుడుగా పనిచేయడానికి లక్ష డాలర్లు తీసుకుంటాడు.

జూలియన్‌కు 12వ యేట రెండు చేతులు కాలిపోయాయి. అవిటి వాడైనాడు - అయినప్పటికీ, తుపాకీ ట్రిగ్గర్ లాగడానికి ప్రత్యేకమైన హుక్స్ ఏర్పాటు చేసుకున్నాడు. తుపాకీ ప్రేల్చడంలో ఆరితేరిన వాడు. ఆయన ఎవరికైనా అంగరక్షకుడుగా పనిచేస్తున్నప్పుడు యజమానిపై ఈగను కూడా వాలనివ్వడు.

జార్జి లూయిస్ బోర్గెన్ ప్రముఖ అర్జెంటైనా కవి, విమర్శకుడు. ఆయన రచనలు అనేకం ఇంగ్లీషులోకి తర్జుమా చేశారు. ఆయన అంధుడు.

1912లో జన్మించిన హెన్రీ విస్కార్డి [జూనియర్] పుడుతూనే పాపం కాళ్ళు లేకుండా పుట్టాడు. ఆయనకు 13 గౌరవ పట్టాలున్నాయి. ఆయన "హ్యూమన్ రిసోర్సెస్ సెంటర్"కు అధ్యక్షుడు అనేక పుస్తకాలు వ్యాసాలు రచించి పేరు పొందాడు. "వైట్ హౌస్"లో వికలాంగులపై చర్చ జరిగినప్పుడు ఆయనను అధ్యక్షునిగా చేశారు. అంతేకాక, చాలా సంస్థలలో ప్రముఖ సభ్యుడు.

పారిస్‌లోని హెన్రీడిటో తాజ్ చిత్రకారుడుగా మంచి పేరు సంపాదించుకున్నాడు. ఆయనకు తన 14వ ఏట పెరుగుదల ఆగిపోయిందట. పైగా ఆయన కుంటివాడు కూడా. "నా అవిటి తనం నా చిత్రలేఖనానికి ఎలాంటి అడ్డు కాదు" అని హెన్రీ చెబుతాడుట నవ్వుతూ.

జేమ్స్ తర్బర్ చిన్న తనంలో ఒక కన్నును ప్రమాదంలో పోగొట్టుకున్నాడు. పెద్దయిన తర్వాత రెండవది కూడా పనిచేయడం మానివేసింది. ఆయన "ది న్యూయార్కర్" పత్రికకు వ్యాసాలు వ్రాసేవాడు. చాలా పుస్తకాలు, నాటకాలు కూడా వ్రాశాడు. ఆయన పేరు పొందిన "కార్టూనిస్టు" కూడా.

లుడ్విగ్ వాన్‌బీథోవిన్ 1770లో జన్మించాడు. తన 32వ యేట సగం చెవిటి వాడయ్యాడు. 46వ యేట పూర్తిగా చెవిటివాడయ్యాడు. ఆ తర్వాత కాలంలో అద్భుతమైన సంగీత రచన చేసి ప్రపంచ ప్రఖ్యాతుడైనాడు.

\- రవీంద్ర